క్లుప్తంగా

స్వయంభూ ఆలయం పునర్నిర్మాణం


స్వయంభూ గణపతి ఆలయం

ఎస్.రాయవరం : చినగుమ్ములూరు గ్రామంలో నర్సీపట్నం రోడ్డు రైల్వేస్టేషన్ సమీపంలో శ్రీ స్వయంభూ గణపతి ఆలయ పునర్ నిర్మాణం కార్యక్రమంలో భాగంగా మంగవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ ఊరేగింపు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బుధవారం స్వామి విగ్రహ ప్రతిష్ఠ వైభవంగా నిర్వహించనున్నారు.

ఘనంగా పారిపల్లమ్మ పండగ


అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

అచ్యుతాపురం/మునగపాక(అనకాపల్లి): అచ్యుతాపురం, మునగపాక మండలాల సరిహద్దు గ్రామాల్లో పారిపల్లమ్మ పండగను మంగళవారం ఘనంగా నిర్వహించారు. వాడ్రాపల్లి, గొల్లలపాలెం, మల్లవరం, ఆవరాజం, హరిపాలెం తదితర గ్రామాల్లో ఈ పండగ సందర్భంగా ఆలయాలకు భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. హరిపాలెం ఉభయ తెలుగు రాష్ట్రాల ఆహ్వానపు నాటిక పోటీలు నిర్వహించారు.

మహిళలకు రంగవల్లుల పోటీలు


ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

అచ్యుతాపురం(అనకాపల్లి) : అచ్యుతాపురం మండలంలోని అచ్యుతాపురం పంచాయతీ వద్ద మంగళవారం ఏసియన్ పెయింట్స్, అంబుజా సిమెంట్స్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం, నీటి దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు రంగ వల్లుల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ విమలనాయుడు, కో ఆప్షన్ జెడ్పీ సభ్యుడు నర్మాల కుమార్, కార్యదర్శి అమ్మాజీ, కోన బుజ్జి, దేశంశెట్టి శంకరరావు పాల్గొన్నారు.

హెచ్ఐవీపై అవగాహన


హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై అవగాహన కల్పిస్తున్న సీడ్ మొబైల్ ఐసీటీసీ ప్రతినిధులు

పాయకరావుపేట : ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో ఇండియా లింక్ వర్కర్స్ స్కీమ్, సీడ్ మొబైల్ ఐసీటీసీవారు సత్యవరం గ్రామంలో హెచ్ఐవీ ఎయిడ్స్ వ్యాధి నివారణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో 45 మందికి ఉచితంగా హెచ్ఐవీ పరీక్షలు చేశారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డి.స్వరాజ్యం, పీహెచ్ఎన్ అప్పలనర్స, హెచ్ఎస్ శ్రీను, ఎం.ఎల్.హెచ్.పి. దుర్గ, ఏఎన్ఎం తులసి, సీడ్ ఎల్ టి.కిషోర్, లింక్ వర్కర్ జీసీహెచ్ నర్సింగరావు, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పంచదార్లలో ఉచిత వైద్య శిబిరం


వైద్య సేవలందిస్తున్న శ్రావణ్‌కుమార్, రామలక్ష్మి

రాంబిల్లి : పంచదార్లలో మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. అనకాపల్లి సత్యదేవ్ ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో డాక్టర్ శ్రావణ్‌కుమార్, డాక్టర్ రామలక్ష్మి వైద్య సేవలందించారు. ఉచితంగా మందులు అందజేశారు. పలు గ్రామాల్లో తమ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సత్యదేవ్ ఆస్పత్రి మేనేజర్ సురేంద్ర కోరారు. కార్యక్రమంలో ఆస్పత్రి ఎగ్జిక్యూటివ్ నూకేష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సాక్షి
మీరు సాక్షి చందాదారులుగా చేరదలుచుకున్నారా!
లేదా మీకు పేపరు అందటంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయా!
సంప్రదించవలసిన నెంబరు
✆ 9966329167, 9912440601
సాక్షి

పౌర్ణమి వేళ...సందడిగా తిరనాళ్లు

- ఉపమాకకు పోటెత్తిన భక్తులు
- సందడిగా వెంకన్న కల్యాణోత్సవాలు

నక్కపల్లి : ఉపమాక వెంకన్న వార్షిక కల్యాణోత్సవాల్లో భాగంగా పౌర్ణమినాడు వేంకటేశ్వరస్వామి ఆలయానికి మంగళవారం భక్తులు వేలాదిగా తరలివచ్చారు. క్యూలైన్లలో స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఉపమాకలో ఉదయం నుంచి రాత్రి వరకు పెద్ద తిరునాళ్ల జరిగింది. వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన భక్తులంతా ఉపమాకలో ఏర్పాటు చేసిన వివిధ దుకాణాల వద్దకు వెళ్లి తమకు కావాల్సిన సామగ్రి, మసాలా దినుసులు, సుగంధ ద్రవ్యాలు, ఇత్తడి స్టీల్, సిల్వర్ సామగ్రి కొనుగోలు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయం వద్ద కోలాటం, భజన కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. తిరుమల తిరుపతి దేవస్థానం వారి హిందూ ధర్మప్రచార ప్రాజెక్టు, అన్నమాచార్య ప్రాజెక్టు వారి ఆధ్వర్యంలో పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఏపీ ట్రాన్స్‌కో నక్కపల్లి సెక్షన్ చెందిన ఏడీఈ లక్ష్మణరావు, ఏఈ కృష్ణ ఆధ్వర్యంలో సిబ్బంది పౌర్ణమి నాడు ఆలయానికి వచ్చిన భక్తులకు పులిహోర, మజ్జిగ పంపిణీ చేశారు. నక్కపల్లికి చెందిన మేడేటి శంకర్రావు వాటర్ ప్యాకెట్లు సరఫరా చేశారు. జాతీయ రహదారి నుంచి ఉపమాక వరకు వాహనాల రాకపోకలతో ఉపమాక రోడ్డు కిటకిటలాడింది. పోలీసులు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు.


మహాద్వారం నుంచి స్వామిని దర్శించుకునేందుకు క్యూలైన్లో వెళ్తున్న భక్తులు


భక్తులకు పులిహోర పంపిణీ చేస్తున్న ట్రాన్స్‌కో సిబ్బంది


ఆలయంలో మహిళల కోలాటం

జోరుగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం


దేవవరంలో నాయకుల ఎన్నికల ప్రచారం


సీతంరాజు సుధాకర్‌కు ఓటు వేయాలని పట్టభద్రులను కోరుతున్న నాయకులు


అచ్యుతాపురంలో వైఎస్సార్‌సీపీ నాయకుల ప్రచారం

నక్కపల్లి : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. వైఎస్సార్‌సీపీ మద్దతుతో పోటీ చేస్తున్న సీతంరాజు సుధాకర్‌ను గెలిపించాలంటూ మంగళవారం నక్కపల్లి మండలంలో దేవవరం, ఒడ్డిమెట్ట, చినరామభద్రపురం, గొడిచర్ల, రేబాక, జగన్నాథపురం, ఉద్దండపురం, సీతంపాలెం, గ్రామాల్లో కాపు కార్పొరేషన్ డైరక్టర్ విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. పట్టభద్రులు, నిరుద్యోగులు, ఉపాధ్యాయులు, ప్రైవేటు ఉద్యోగులు, వలంటీర్లు, సచివాలయ సిబ్బందిని స్వయంగా కలిసారు. సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. సుధాకర్‌ను శాసనమండలికి పంపిస్తే ఈ ప్రాంత సమస్యలపై ప్రస్తావించి పరిష్కారానికి కృషి చేస్తారన్నారు. నమూనా బ్యాలెట్ పేపర్‌ను చూపించి సీరియల్ నంబరు 3లో మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పొడగట్ల పాపారావు, జిల్లా స్టూడెంట్ విభాగం అధ్యక్షుడు కొప్పిశెట్టి హరిబాబు,వైస్ ఎంపీపీ వెలగా ఈశ్వరరావు, సర్పంచ్‌లు సాదిరెడ్డి శ్రీను, వెంకటేష్, తళ్ల భార్గవ్, అల్లు రమణ, ఎంపీటీసీలు గంటా తిరుపతిరావు, గొర్ల గోవిందు, నిట్ల గోవిందు, స్థానిక నాయకులు దండు బలరామరాజు, పెదరాము, పైలాసూరిబాబు, సఖిరెడ్డిరమణ, వెదుళ్ల పాపారావు పాల్గొన్నారు.

పాయకరావుపేట : ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి, వైఎస్సార్ కాంగ్రెసు పార్టీ బలపర్చిన సీతంరాజు సుధాకర్‌కు ఓటు వేసి గ్రాడ్యుయేట్స్ అందరూ గెలిపించాలని పట్టణంలో నాయకులు ప్రచారం నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు ధనిశెట్టి బాబూరావు, జెడ్పీటీసీ లంక సూర్యానారాయణ, ఏఎంసీ వైస్ చైర్మన్ గూటూరు శ్రీను వివిధ పాఠశాలలకు వెళ్లి ఉపాధ్యాయులను కలిసి, ఈ నెల 13న జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత కల్పించాలని కోరారు.

అచ్యుతాపురం(అనకాపల్లి) : అచ్యుతాపురం ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులను ఎంఎల్‌సీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ బలపరిచిన సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని వైఎస్సార్‌సీపీ నేతలు అభ్యర్థించారు. మంగళవారం మండల కేంద్రంలో పలువురిని కలిసి ఓటు అభ్యర్థించారు. మండల పార్టీ అధ్యక్షుడు దేశంశెట్టి శంకర్‌రావు, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు నర్మాల కుమార్, కూండ్రపు విమలనాయుడు, కోన బుజ్జి పాల్గొన్నారు.

కష్టపడేవారికి పార్టీలో గుర్తింపు


యలమంచిలిలో ఎంపీపీ గోవింద్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే కన్నబాబురాజు

యలమంచిలి : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే కార్యకర్తలకు ఎప్పుడు గుర్తింపు ఉంటోందని ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తిరాజు (కన్నబాబురాజు) అన్నారు. మంగళవారం యలమంచిలి పార్టీ కార్యాలయంలో ఎంపీపీ బోదెపు గోవింద్‌కు విశాఖపట్నం, అనకాపల్లి, విజయనగరం జిల్లాల పంచాయితీ రాజ్ వింగ్ కార్యదర్శిగా ఎంపికయిన సందర్భంగా ఎమ్మెల్యేతో పాటు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కన్నబాబురాజు మాట్లాడుతూ యలమంచిలి నియోజకవర్గంలో పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీకి విధేయునిగా సేవలందిస్తున్నాడని, యలమంచిలిలో వైఎస్సార్‌సీపీ బలోపేతానికి ఎంతో కృషి చేశాడని,పార్టీని నమ్ముకున్న వైఎస్సార్‌సీపీలో సముచిత స్థానం దక్కుతుందనడానికి ఎంపీపీ గోవింద్ ఒక ఉదాహరణ అని అన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితో వెన్నంటి నడిచిన ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్తకు సముచిత స్థానాన్ని కల్పించారని, రాష్ట్ర స్థాయిలో అన్ని కులాలకు చెందిన నాయకులకు వివిధ అనుబంధ కమిటీల్లో స్థానం కల్పించారని అన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాలో పార్టీకి పంచాయతీరాజ్ విభాగానికి సేవలందించేందుకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే కన్నబాబు రాజుకు ఎంపీపీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమారవర్మ, మాజీ జెడ్పీటీసీ యర్రయ్యదొర, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, రంగాసాయి, కొల్లి త్రినాథ్, బెజవాడ నాగేశ్వరావు తదితరులు అభినందించారు.

విద్యార్థుల్లో సృజనాత్మకతకు పదును పెట్టాలి


ఉపాధ్యాయుల శిక్షణ తరగతుల్లో మాట్లాడుతున్న డిప్యూటీ డీఈవో ప్రేమ్‌కుమార్

యలమంచిలి : విద్యార్థులకు సృజనాత్మకమైన విద్యనందించాలని, ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా బోధన చేపట్టాలని డిప్యూటీ డీఈవో ప్రేమ్‌మార్ పేర్కొన్నారు. మంగళవారం యలమంచిలి స్టేషన్ రోడ్డు పాఠశాలలో గణితం, సైన్సుపై ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులను ఆయన సందర్శించారు. ప్రయోగాత్మకమైన విద్యను గణితంలో సులభతరమైన మెలకువలు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన జరపాలన్నారు. విద్యార్థుల అభ్యాసంపై నిరంతరం పర్యవేక్షణ చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఉతీర్ణత శాతాన్ని పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, వి.నూకరాజు, విశ్వేశ్వరావు, నాగేశ్వరావు, మూర్తి పాల్గొన్నారు.

గొడిచర్ల పీహెచ్‌సీ తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో


పీహెచ్‌సీ వద్ద వైద్యసిబ్బందితో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో డాక్టర్ హేమంత్

నక్కపల్లి : గొడిచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ హేమంత్ మంగళవారం తనిఖీ చేశారు. ఇక్కడ ఆస్పత్రి రిపేరు పనులు పరిశీలించారు. ఇక్కడ భవనం పాడవడంతో మరమ్మతు పనులు చేపట్టారు. ఆ పనులను పరిశీలించారు. అనంతరం ఆస్పత్రిలో సదుపాయాలు, గర్భిణులకు అందిస్తున్న మందులు, వైద్య సహాయక చర్యలు గురించి ఆరా తీశారు. ఈనెల 14వ తేదీన నిర్వహించనున్న నేషనల్ డీవార్మింగ్‌డే ఏర్పాట్లపై పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ కిషోర్‌తో చర్చించారు. త్వరలో ప్రారంభమయ్యే ఇంటర్ పరీక్షల నేపథ్యంలో పరీక్ష కేంద్రాల వద్ద మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు.

సీతంరాజు సుధాకర్‌కు మద్దతుగా ప్రచారం


మునగపాక అంబేడ్కర్ కాలనీలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు


పంచదార్లలో సీతంరాజుకు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తిరాజు

మునగపాక(అనకాపల్లి) : ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ మద్దతుదారు అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను గెలిపించాలని మునగపాక మండల వైఎస్సార్‌సీపీ నేతలు మంగళవారం మునగపాక అంబేడ్కర్ కాలనీలో ప్రచారం నిర్వహించారు. మండల సచివాలయ కన్వీనర్ పొలిమేర పూర్ణ చంద్ర గణేశ్ ఆధ్వర్యంలో బృందం పట్టభద్రులను కలిసి సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటును వేయాలని అభ్యర్థించారు. ఈ ప్రచారంలో పిల్లి కనక అప్పారావు, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌ఛార్జ్ రామ్మోహన్‌రావు, ఎంపీటీసీ గణేశ్, మునగపాక సచివాలయ కన్వీనర్ బొడ్డేడ మహేశ్ పాల్గొన్నారు.

సీతంరాజుకు మద్దతుగా ఎమ్మెల్యే ప్రచారం

రాంబిల్లి : ఎమ్మెల్సీగా సీతంరాజు సుధాకర్‌ను గెలిపించాలని ఎమ్మెల్యే యు.వి. రమణమూర్తిరాజు(కన్నబాబు) కోరారు. మంగళవారం ఆయన పంచదార్లలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పలువురు పట్టభద్రులను కలిసి జగనన్న సంక్షేమ పాలనను చూసి సుధాకర్‌ను గెలిపించాలన్నారు. డీసీసీబీ మాజీ చైర్మన్ ఉప్పలపాటి సుకుమారవర్మ, ఎంపీపీ జి.శిరీషశ్రీనుబాబు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పిన్నంరాజు కిషోర్, మండల సచివాలయ కన్వీనర్ రామకృష్ణ, డీఎస్ఎన్ రాజు పాల్గొన్నారు.

ఎస్.రాయవరం : ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గంలో పోటీ చేయనున్న వైఎస్సార్‌సీపీ బలపరచిన అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఒమ్మవరం సర్పంచ్ ,ఎంపీటీసీలు పాపారావు, బాలం సూరిబాబు కోరారు. ఒమ్మవరంలో మంగళవారం పట్టభద్రులు వద్దకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు గొంతిన సత్యనారాయణ, మాజీ సర్పంచ్ చిందాడ మంగ, విద్యాకమిటీ చైర్మన్ చిన్న పాల్గొన్నారు.

కోటవురట్ల: వైఎస్సార్‌సీపీ బలపరిచిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు కోరారు. మాజీ ఎమ్మెల్సీ డీవీ సూర్యనారాయణరాజు కార్యాలయంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం సమావేశమయ్యారు. పట్టభద్రులను కలుసుకుని మొదటి ప్రాధాన్యత ఓటును సుధాకర్‌కు వేయాలని కోరారు. మాజీ ఎమ్మెల్సీ డీవీ సూర్యనారాయణరాజు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి సీతారామరాజు పాల్గొన్నారు.


వమ్మవరంలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు


కోటవురట్లలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బాబూరావు

వైభవంగా శోభాయాత్ర

ఎస్.రాయవరం : అడ్డురోడ్డు కూడలిలో మంగళవారం శ్రీ అభయాంజనేయ స్వామి వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. వేకువ జామునుంచి స్వామికి సింధూర, తమలపాకు పూజలు నిర్వహించి ఉత్సవ మూర్తికి అభిషేకాలు నిర్వహించారు. దంపతులతో సింధూర పూజలనంతరం నాలుగు రోడ్లపై శోభాయాత్ర నిర్వహించారు. శ్రీరామ నామం చెబుతూ పురవీధుల్లో నిర్వహించిన శోభాయాత్రతో ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. ఆలయ ప్రాంగణంలో కోలాటం అలరించింది. మధ్యాహ్నం అన్న సమారాధన నిర్వహించారు.

లక్ష్యంతో ఉన్నత స్థాయికి ఎదగాలి..


వార్షికోత్సవంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాబూరావు

కోటవురట్ల: విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగి మంచి జీవితాలను పొందాలని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం వార్షికోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రుల కలను సాకారం చేసేలా పట్టుదలతో చదవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల బంగారు భవితకు ఎన్నో సంస్కరణలు చేపట్టిందన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. మాజీ ఎమ్మెల్సీ సూర్యనారాయణరాజు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి సీతారామరాజు, జెడ్పీటీసీ సభ్యురాలు ఉమాదేవి, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు రమేష్, రాంబాబురాజు, సర్పంచ్ అనిల్‌కుమార్, ఎంపీటీసీ రాంబాబు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

- డిప్యూటీ డీఈవో ప్రేమ్‌కుమార్
- యలమంచిలి స్టేషన్ రోడ్డు పాఠశాలలో మహిళా దినోత్సవం


స్టేషన్ రోడ్డు పాఠశాలలో ఆయాలను సన్మానిస్తున్న డిప్యూటీ డీఈవో ప్రేమ్‌కుమార్

యలమంచిలి : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని డిప్యూటీ డీఈవో ప్రేమ్‌కుమార్ పేర్కొన్నారు. మహిళా దినోత్సవం పురస్కరించుకొని యలమంచిలి స్టేషన్ రోడ్డు పాఠశాలలో మహిళా దినోత్సవ వేడుకలు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పనిచేస్తున్న ఆయాలను డిప్యూటీ డీఈవో ప్రేమ్‌కుమార్, ఉపాధ్యాయులు దుశ్శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించాలని అన్నారు. ప్రభుత్వం మహిళలకు అన్ని విధాలుగా చేయూతనందిస్తోందని విద్య, ఉద్యోగాల్లో మహిళలకు మంచి అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లిప్ కార్యక్రమాన్ని పరిశీలించిన డీఈవో


విద్యార్థితో మాట్లాడుతున్న డీఈవో వెంకట లక్ష్మమ్మ

మునగపాక(అనకాపల్లి) : విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మరింత మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు శ్రమించాలని డీఈవో వెంకట లక్ష్మమ్మ సూచించారు. మండలంలోని మునగపాక ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న లిప్ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో మమేకం అయ్యారు. ఉన్నత పాఠశాలలోని మధ్యాహ్న భోజన పథకం తీరు తెన్నులపై ఆరా తీశారు. మెనూ అమలు చేస్తున్నారా..? లేదా అని నిర్వాహకులను ఆరా తీశారు. ఎలిమెంటరీ పాఠశాలలో టీచింగ్ ఎట్ లెవెల్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. విద్యార్థుల గణిత సామర్థ్యాలను పరిశీలించారు. 8వ తరగతి విద్యార్థులకు అందించిన ట్యాబ్‌లలో బైజూస్ కంటెంట్ వినియోగం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డీఈవో వెంట అసిస్టెంట్ మానిటరింగ్ ఆఫీసర్ లక్ష్మి, ఎంఈవో వేణుగోపాలరావు, హెచ్ఎం సూర్యనారాయణ, ఆర్పీ ఉమామహేశ్వరరావు, సీఆర్పీలు అచ్యుత కృష్ణ, గోవింద్ పాల్గొన్నారు.



